విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 01, మే -2025 4 పేజీలు

పోతిరెడ్డిపాలెం దుర్ఘటన అత్యంత విషాదకరం - ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు నియోజకవర్గం పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం అత్యంత విషాదకరమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి అన్నారు. కారు ఓఇంట్లోకి దూసుకెళ్లడంతో ఇంటి యజమాని రమణయ్యతో పాటు నారాయణ మెడికల్ కాలేజీ విద్యార్థులు యగ్నేష్, జీవన్ నారాయణ, నరేష్, అభిసాయి, అభిషేక్ మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు.మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

రూ.379 కోట్లతో జడ్పీ బడ్జెట్ ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రస్తుత వేసవికాలంలో గ్రామాల్లో మంచినీటి కొరతలేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కోరారు.బుధవారం జెడ్పి హాల్లో 2025-26 బడ్జెట్ ఆమోదం, ఇతర అంశాలకు సంబంధించి జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కావలి శాసన సభ్యులు కృష్ణ రెడ్డి,డిఆర్ఓఉదయభాస్కర్, జెడ్పి సి ఇ ఒ విద్యారమ పాల్గొన్నారు.వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ చర్యలు, కావలి కాలువ మరమ్మత్తు పనులు, చింతారెడ్డి పాలెం వద్ద అండర్ పాస్ నిర్మాణం, జల్ జీవన్ మిషన్ పనులు, జెడ్పి గ్రాంట్ నిధులతో చేసే అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు జెడ్పి ఛైర్ పర్సన్, జెడ్పిటిసి సభ్యులను ఆహ్వానించకపోవడం, పెండింగ్ లో ఉన్న జెడ్పిటిసి సభ్యుల గౌరవ వేతనం వంటి సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించేవిధంగా అన్ని శాఖల అధికారులకు తెలియజేస్తామని డిఆర్ఓ తెలిపారు. అదేవిధంగా ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న జెడ్పిటిసి సభ్యుల గౌరవ వేతనం గురించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామని జెడ్పి సిఇఒ తెలిపారు. గత సమావేశంలో తాము అడిగిన ప్రశ్నలకు స్పందించి తీసుకున్న చర్యల వివరాలను యం ఎల్ సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలుసుకున్నారు. బడ్జెట్ ప్రతిపాదనలను వివిధ అంశాల వారీగా వివరిస్తూ గత

2

జ్యూస్ పిండేస్తున్న బత్తాయి రైతు బాధ.!

పెట్టుబడులు బారెడు, ఆదాయం మూరెడు
విపరీతంగా పెరిగిన బత్తాయి సాగు ఖర్చులు
నాడు టన్ను ధర 50 వేలు, నేడు రూ.20000 ధర
బత్తాయి రైతుల ఆశలను వమ్ము చేసిన ధరలు
నడి సంద్రంలో బత్తాయి రైతు
ప్రభుత్వం ఆదుకుంటేనే బత్తాయి రైతుకు మనుగడ

విశాలాంధ్ర-వరికుంటపాడు : కరువు ప్రాంతంలో సిరులు కురిపిస్తూ రైతుకు వెన్నుదన్నుగా నిలిచిన బత్తాయి సాగు నేడు కుప్పకూలిన ధరలతో రైతులను నడి సంద్రంలో నిలిపింది. వివరాల్లోకెళితే ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలాల్లో విస్తారంగా వందల ఎకరాల్లో రైతులు బత్తాయి సాగు చేస్తున్నారు. విపరీతంగా పెరిగిన వ్యవసాయ ఖర్చులు ఒకవైపు రైతును ఇబ్బంది పెడుతుంటే, సకాలంలో వర్షాలు పడక ప్రకృతి కూడా రైతుపై కక్ష కట్టినట్లు కనిపిస్తున్నది. పంట సాగు సమయంలో టన్ను 50 వేలు పైగా పలికిన బత్తాయి ధర నేడు గట్టిగా 20 నుంచి 25 వేలకు కూడా కొనే నాథుడు లేడని రైతులు వాపోతున్నారు. పంట సాగు ఖర్చు మాత్రం లెక్కకు మించి క్రమక్రమంగా పెరుగుతూ రైతుకు ఎనలేని భారంగా నిలిచిందని వారన్నారు. రైతు పరిస్థితి గాలిలో పెట్టిన దీపం వలె ఉన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట దిగుబడి తగ్గడం, రకరకాల వ్యాధులు రావడం, ముఖ్యంగా ధర లేకపోవడం ఈ మూడు కారణాలతో బత్తాయి రైతులు కోలుకునే పరిస్థితి లేదని అంటున్నారు.

50,000 ధర పలికితేనే రైతుకు గిట్టుబాటు

టన్ను బత్తాయి సుమారు 50వేల వరకు ధర పలికితేనే రైతుకు గిట్టుబాటు అవుతుందని పలువురు రైతులు తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధర 20,000 పలుకుతుందని, ఈ విధంగా చూస్తే రైతు తీవ్ర నష్టాలకు గురి కావడం ఖాయమని వారు అన్నారు. లక్షల్లో పంటకు పెట్టుబడి పెట్టి వేలల్లో తీసుకునే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం రైతుకు అండగా నిలవాలి

లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి బత్తాయి పంట సాగు చేసిన రైతులు భారీగా ధరలు పడిపోవడంతో

2

సింహాచలం ఆలయంలో ఘటన దురదృష్టకరం-మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సింహాచలం ఆలయంలో ప్రకృతి వైపరీత్యం వలన జరిగినసంఘటన దురదృష్టకరం బాధాకరంఅని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరులోని మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిజరూప దర్శనానికి విచ్చేసిన భక్తులు అనుకొని ప్రకృతి వైపరీత్యానికి గురైమృతి చెందడం ఒక దురదృష్టకరమైన సంఘటన ప్రకృతి వైపరీత్యం వలన జరిగిన విపత్తు అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనేముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హోం మంత్రి అనిత ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హుటాహుటిన ఘటన జరిగిన స్థలానికి పంపడం జరిగింది వారు అక్కడికి వెళ్లి పరిస్థితులను సమీక్షిస్తూ అవసరమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ఈ తెల్లవారుజామున రెండు గంటలకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. అదే సమయంలో భారీ ఈదురు గాలులతో భారీ వర్షం కురవడం జరిగింది. ఈ పరిస్థితులలో కొండలపై నుంచి భారీగా వర్షం నీరు చేరడంతో ప్రహరీ గోడ కింద ఉన్నటువంటి మట్టి అంతా కరిగి కొత్తగా కట్టినటువంటి ప్రహరీ గోడ కూలడం జరిగిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డ తెలిపారు అనేక ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం నుంచి ప్రసాదం స్కీం కింద ఆలయాలఅభివృద్ధి నిర్మాణం జరుగుతుందిఒకవైపు శ్రీశైలం, మరోవైపు కనకదుర్గమ్మ ఆలయం కొన్ని అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద పూర్తయ్యాయి. సింహాచలంలో కూడా కొంతమేర

2

సీఎం పర్యటనతో మారనున్న ఆత్మకూరు రూపురేఖలు-మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనతో ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్, రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో సీఎం ఆత్మకూరు పర్యటనపై మంత్రి పాత్రి కేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండో సారి ఆత్మకూరు నియో జకవర్గంలో పర్యటనకు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. మొదటి సారి ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల నిమిత్తం సోమశిల పర్యటనకు వచ్చారని, నేడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. నారం పేట వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి భూమిని అభివృద్ధి చేశామని, సీఎం ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎంఎస్ఎంఈ పార్క్ పైలాన్ ఆవిష్కరించి ప్రారంభిస్తారని, ఇక్కడి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలను సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి చెప్పారు. ఆత్మకూరు నారంపేట ఎపిఐఐసి పార్కు ఏర్పాటుతో భారీగా పరిశ్రమలుఈ ప్రాంతంలో ఏర్పాటుకానున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే లక్ష్యంగా 2047 ప్రణాళికను సీఎం రూపొందిం చినట్లు చెప్పారు. మెట్టప్రాంత యువత భవిష్యత్, ఉపాధి ఉద్యోగాలకు ఈ పారిశ్రామికవాడ బాటలు వేస్తుందని మంత్రి ఆకాంక్షించారు. గురువారం ఉద యం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 కు ఆత్మ కూరులోని బాలికల గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సీఎం చేరుకుంటారని,అక్కడ ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు,అధికారులు స్వాగతం పలుకుతారని మంత్రి చెప్పారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెంకు చేరుకుని ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరిజనుల సమస్యలు తెలుసుకుంటారన్నారు.12:10నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామంలోని బిల్డింగ్ వర్కర్స్‌తో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు. అనంతరం 12:35కు నారంపేట ఏపిఐఐసికు చేరు కుని ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పాల్గొంటారని, అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదికలో స్థానికులతోముఖా ముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3:05 కు టిడ్కో గ్రౌండ్ కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్ తో మాట్లాడిన అనంతరం 4:40 కు హెలిప్యాడ్‌కు చేరుకుని 5:45 కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని సీఎం పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో..పారిశుధ్య కార్మికుల ఆందోళన

విశాలాంధ్ర-కందుకూరు : మాకు జీతాలు ఇవ్వరా అంటూ కందుకూరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాని సూటిగా ప్రశ్నిస్తున్నారు. మాకు జీతాలు ఇచ్చేవరకు మా పోరాటం ఆపమని ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నిరసన ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలల నుండి మాకు జీతాలు వేయడం లేదని, 3 సంవత్సరాల 7 నెలలు పి ఎఫ్ వేయలేదని అడిగితే పనిలోనుండి తీసేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యశాలకు వచ్చే ప్రతి రోగికి మేము అనునిత్యం సేవలు చేస్తున్నామని మా చేత పనులు చేయించుకుంటున్నారు తప్ప మాకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని, మమ్మల్ని మనుషులుగా కూడా గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో వైద్యశాలలో పని చేసే ప్రతి కార్మికుల్ని పూల వర్షంతో మమ్మల్ని అభినందించారని తరవాత రోజుల్లో పురుగుల్లా హినంగా చూడటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నిస్తున్నారు. సూపర్వైజర్ సైతం కాంట్రాక్టర్ కి మద్దతు పలుకుతూ మమ్మల్ని ఇబ్బందికి గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వైద్యశాల సూపర్ ఇండెంట్ ని అడిగిన కాంట్రాక్టర్ ఇవ్వంది నేనేం చేయలేనంటూ చెప్పడం బాధాకరమని వారు పేర్కొన్నారు.మాకు న్యాయం జరిగేంతవరకు నిరసన దీక్షను కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు, సిపిఐ నియోజకవర్గా కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి వై ఆనంద్ మోహన్, అధ్యక్షులు కే మురళి, ప్రభుత్వ వైద్యశాల పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బత్తాయి రైతు బాధ.!

(మొదటి పేజీ తరువాయి)
తీవ్ర నష్టాలకు గురవుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. బత్తాయి పంటను టన్ను 50 వేలకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికే ఒకవైపు పొగాకు, కంది, మినుము, పచ్చిశెనగ పంటలకు కూడా ధరలు లేవని మొత్తం మీద రైతాంగం అప్పుల పాలు కావడం ఖాయం అని వారంటున్నారు.

రూ.379 కోట్లతో జడ్పీ బడ్జెట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)
సంవత్సర సవరించిన ఆదాయ వ్యయాలు, 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలను డిప్యూటీ సీఈవో మోహన్ రావు సభ ముందుంచారు. జెడ్పి ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ బడ్జెట్ 379,80, 03, 800 రూపాయల అంచనా తో ఆమోదించినట్లుగా తెలిపారు. జిల్లా పరిషత్, పంచాయతీరాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ విభాగం యొక్క ఆదాయ వ్యయాలను కలుపుకొని తయారు చేసినట్లుగా వివరించారు. 2024-25 సంవత్సరమునకు సవరించిన అంచనాలు ప్రకారం 354 కోట్లు ఆదాయం గాను, 343 కోట్లు వ్యయం గాను, అలాగే 2025 - 26 సంవత్సరమునకు బడ్జెట్ అంచనాలు 379 కోట్లుగా, వ్యయం 368 కోట్లు గా తయారుచేసి, 10 కోట్లు మిగులు బడ్జెట్ తో అంచనాలు తయారుచేసినట్లుగా వివరించారు.

సింహాచలం ఆలయంలో ఘటన దురదృష్టకరం-మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి)
ఆలయ అభివృద్ధి పనులుప్రసాదంస్కీం కిందప్రారంభమయ్యాయి. అటు పర్యాటక రంగం, ఇటు దేవాదాయ శాఖ పరివేక్షణలో ఈ నిర్మాణ పనులు జరుగుతాయిసింహాచలంలో జరిగే చందనోత్సవం ప్రభుత్వ పండుగ గుర్తించడం జరిగింది దేవాదాయ శాఖ మంత్రిగా నేను, రెవిన్యూ శాఖ మంత్రి, హోం మంత్రి, అనువంశిక ధర్మకర్తగా అశోక్ గజపతిరాజు దాదాపు రెండు నెలల నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం ప్రకృతి వైపరీత్యతో దాదాపు7 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ఘటనపై పూర్తి విచారణ చేయాలని అధికారులను ఆదేశించాము.ఘటన జరిగిన తథనంతరం సహాయక చర్యలు ముమ్మరం చేసి దూరప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులకు స్వామి వారి దర్శనం సజావుగా సాగేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ప్రస్తుతానికి దర్శనాలన్నీఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతున్నాయి.భక్తుల నుంచి కూడా ఏర్పాట్లపై మంచి స్పందన వస్తుంది. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు అన్ని సజావుగా సాగాయని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఒక్క దురదృష్ట ఘటన మినహా అంతా సజావుగా సాగుతుంది.
అనుకోని భారీ వర్షాలతో ఈ పరిస్థితి నెలకొంది ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేసింది.వేకువ జాము నుంచే హోం మంత్రి రెవిన్యూ శాఖ మంత్రి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మిగతా వారిని గుర్తించేపనిలో అధికారులు నిమగ్నమయ్యారు.సింహాచలం ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులు, మంత్రులతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అధికారులు, మంత్రులు ఆనం, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనిత, అనగాని సత్యప్రసాద్, ఎంపి భరత్, సింహాచల దేవాలయ ధర్మకర్త అశోక్ గజపతి రాజుజిల్లా అధికారులతో మాట్లాడి ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్న సిఎం.చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సింహాచల ఘటనపై తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీమృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేలు పరిహారం ప్రకటించిన ప్రధానివిచారణ పూర్తి చేసి మూడు నాలుగు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటాం.బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖలో పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటాంఆ కుటుంబాలకుఅన్ని విధాల అండగావుంటాంఅనిమంత్రిఆనంరామనారాయణరెడ్డి తెలిపారు.

బోగోలులో పలువురిని పరామర్శించిన మాజీశాసనసభ్యులు రామిరెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలంలో వివిధ కారణాలతో ఇటీవల మృతిచెందిన పలువురు కుటుంబసభ్యులను బుధవారం కావలిమాజీ శాసనసభ్యుడురామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డిపరామర్శించి కుటుంబ సభ్యులకుధైర్యం చెప్పాడు.బేతనిపేటకుచెందిన గంగపట్ల వెంకయ్య,గంగపట్ల సోమయ్య,తాళ్లూరుఅరుంధతి వాడకుచెందినయేసుపోగు మొలకయ్య, సోమవారంరాత్రి రోడ్డుప్రమాదంలోమరణించిన యువస్నేహితులకుటుంబ సభ్యులను కలిసితనప్రగాఢ సానుభూతినితెలిపారు. పై కార్యక్రమంలోఆయనవెంటవైసీపీ సీనియర్ నాయకులు మద్దిబోయినవీరరఘు,తాళ్లూరు మాల్యాద్రి,మేకలశ్రీనివాసులు, సాల్మన్ రాజు, యంపిటిసి సుందరరాజు,సూరపనేని శ్రీనివాసులు,వెంకయ్య తదితరులుఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర-విడవలూరు :విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఎన్జీవో శేఖర్ అన్నారు విడవలూరు గ్రంథాలయ లో విజ్ఞానం శిబిరం నిర్వచనంలో జరిగింది ఇందులో విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనము కథలు చెప్పటం రాయుంగు మరియు ఆటలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్జీవో మాట్లాడుతూ

వేసవి శిక్షణ తరగతులు భాగంగా మూడో రోజు విద్యార్థులతో నీతి కథలు మహనీయుల జీవిత చరిత్ర సంబంధించిన పుస్తకాలను చదివించారు. వేసవి సెలవులను ప్లానింగ్ ప్రకారం ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు ప్రతి విద్యార్థి వారిలో ఉండే ఫ్యాషన్ ఫ్యానింగ్ సామర్థ్యం ఫ్యాషన్ గోల్డ్‌లో తెలుసుకునే ముందుకు సాగినప్పుడు విజయాలు అందిపుచ్చుకోవచ్చని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ నిరోప విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ 50 లక్షల ఆర్థిక సాయం అభినందనీయం

జనసేన నాయకులకు కృతజ్ఞతలు..

విశాలాంధ్ర-కావలి :ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్ కుటుంబానికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 50 లక్షల ఆర్థిక సహాయం చేయటం అభినందనీయం అన్నారు. బుధవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ , జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ."ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండించారు. మధుసూదన్ కుటుంబానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని పవన్ కళ్యాణ్ భరోసా ఇవ్వడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. ఆయన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తారు" అని అన్నారు. మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారని, ఆయనకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. "పవన్ కళ్యాణ్ ప్రకటించిన 50 లక్షల ఆర్థిక సహాయం మధుసూదన్ కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆయన మానవత్వం, సానుభూతికి ఇది నిదర్శనం" అని జనసేన నాయకులు పేర్కొన్నారు .ఉగ్రవాదులను కూకటి వేళ్లతో పెకిలించివేయాలని అన్నారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు

మధుసూదన్ కుటుంబానికి 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తిని భారతదేశంలో మునుపెన్నడూ చూడలేదని, భవిష్యత్తులో ఉండబోరన్నారు. మధుసూదన్ కుమారుడు 10 సంవత్సరాల వయసులో 20 సంవత్సరాల మెచ్యూరిటీ కలిగి ఉన్నాడని అన్నారు. మధుసూదన్ భార్య కామాక్షి రాత్రిపూట బాబు ఏడుస్తున్నాడని పవన్ కళ్యాణ్ కి చెప్పలేదని, కానీ పవన్ కళ్యాణ్ సంతాప సభలో చెప్పడం ఆయన సిక్స్ సెన్స్ కి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ షేక్ జమీర్ , పట్టణ ఉపాధ్యక్షుడు గాదంశెట్టి రవికుమార్, జిల్లా నాయకులు పవన్ కుమార్ యాదవ్ , దగదర్తి మండల అధ్యక్షులు వెంకట్ యాదవ్, సీనియర్ నాయకులు పోకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వర్లు బెల్లంకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా వాసవి కన్యకాపరమేశ్వరి పునఃప్రతిష్ఠా కుంభాభిషేకం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మే 18వ తేదీన వాసవి మాత పునః ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండుగలా జరగనుంది అని శృంగేరీ జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలు మే 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు కందుకూరు వెంకట సత్యనారాయణ, ఇతర సభ్యులు కార్యక్రమ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13వ తేదీన పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తారని వెల్లడించారు. మే 17వ తేదీన స్వామివారి పూర్ణకుంభ స్వాగతం ఉంటుందని, అనంతరం శృంగేరీ పీఠాధిపతుల అనుగ్రహ భాషణం ఉంటుందని వారు పేర్కొన్నారు. ముఖ్యమైన ఘట్టమైన పునః ప్రతిష్ఠా కుంభాభిషేకం మే 18వ తేదీన ఉదయం 9 గంటలకు శాస్త్రోక్తంగా జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. కుంభాభిషేకం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వారు వివరించారు. ఈ పునః ప్రతిష్ఠా మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిటీ ప్రచార కార్యదర్శి సి. వి. సి సత్యం, ప్రముఖులు ఒలేటి నాగేశ్వరరావు, కోశాధికారి నల్లూరి రోశయ్య, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదం శెట్టి వేణుగోపాల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

షోరీవికాసంపై ప్రత్యేకవేసవిఅవగాహనసదస్సులు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం స్త్రీశక్తి భవనం సమావేశ మందిరంలో బుదవారంకావలి ఐసిడిఎస్ ప్రాజెక్టుఅధికారి సౌజన్య ఆధ్వర్యంలో కిషోరీ వికాసం కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూగ్రామీణప్రాంతాలలో ఉన్నకిషోరీబాలికలు వేసవి సెలవులకుఇంటివద్దఉంటారని, వారినిగ్రూపులుగావిభజించి బాల్య వివాహాలవలనకలిగే అనర్థాలు,చట్టాలపైఅవగాహన, హెల్ప్‌లైన్ నంబర్లు 181, 1098ల వినియోగంపై అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కోటేశ్వరి,వాణి,సుప్రజ,మహిళా సంరక్షణ కార్యదర్శులు,వైద్య, అంగనవాడిసిబ్బంది,పొదుపు మహిళలుపాల్గొన్నారు.

జేసీబి ఢీ కొని యువకుడికి గాయాలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : జేసీబి ఢీ కొని యువకుడికి తీవ్ర గాయాలై కుడి చెయ్యి విరిగిన సంఘటన మండలంలోని అయ్యవారి పల్లి గ్రామంలో బుధవారం ఉదయం జరిగింది . స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఈతముక్కల గ్రామానికి చెందిన షేక్. అంబూద్ అనే యువకుడు ఆర్మీకి సెలెక్ట్ అయ్యాడని గురువారం గుంటూరులో పరీక్ష రాసేందుకు తన ఫ్రెండ్ వద్దకు పామూరు బయలుదేరి వెళ్తున్నట్లు చెప్పారు. అయ్యవారిపల్లి గ్రామంలో హైవే పనులు చేస్తున్న జెసీబి ఢీ కొట్టడంతో బైక్ నుంచి కింద పడి కుడి చేతికి తీవ్ర గాయాలై చెయ్యి విరిగినట్లు తెలిపారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం సమాచారం అందించారు. వైద్యం కోసం కందుకూరు తరలించినట్లు చెప్పారు.

108 ఈఎంటీ నిర్లక్ష్య వైఖరి

సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనం లోకి స్థానికలు సహాయంతో క్షత గాత్రుడు షేక్ .అంబూద్ ని 108 వాహనంలోకి ఎక్కించారు. అయితే ఈఎంటి అంబులెన్స్ మార్గమధ్యంలో చికిత్స చేయాల్సి ఉండగా ఈఎంటి వాని మాత్రం తాను ఇక్కడ వైద్యం చేసిన తర్వాతనే అంబులెన్స్ ముందుకు కదులుతుందని చెప్పడంతో స్థానికులు అవాక్కయ్యారు. స్థానికులు ఓ వైపు ప్రాణం పోయేలా ఉందని ఎంతచెప్పినా వినకుండా సుమారు 15 నిమిషాల పాటు అక్కడే అంబులెన్స్ నిలుపుదల చేసింది. క్షతగాత్రులకి వైద్యం చేస్తే తప్ప బండి కదిలేది లేదని అనడంతో ప్రజలు అవాక్కయ్యారు. ప్రాణం పోతుంటే ఇక్కడ వైద్యం చేయడమేంటని ప్రజలు ప్రశ్నించారు . ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుకునే ఇలాంటి వారిపై ఉన్నతాధికారి చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

దామిశెట్టి శ్రీనివాసులు నాయుడుకి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-కావలి :కావలిలో దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు పెద్ద ఖర్మకు హాజరై వారి చిత్రపటం పూలతో శ్రద్ధాంజలి ఘటించిన జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధాకర్ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయులు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు కావలిలో తనకంటూ ఓ రాజీకీయ నాయకుడిగా గుర్తింపు ఉన్న వ్యక్తి ఎప్పుడు కనిపించిన నన్ను ఎంతో ప్రేమతో పలరుంచేవారు, ఇంటికి భోజనానికి రమ్మని ఎన్నోసార్లు ఆహ్వానించారు కానీ కొన్ని కారణాలవల్ల వెళ్ళేక పోయాను కానీ వీరి పార్థివ దేహాన్ని చూడడానికి వెళ్లినరోజు ఎంతో బాధ పడ్డాను ఇంటికి వచ్చి ఇలా చూడాల్సి వచ్చిందే అని. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అని వీరికి జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికుల తరుపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను అని తెలిపారు.

వైసీపీ నుండి టిడిపిలోకి భారీ వలసలు..!

విశాలాంధ్ర-వరికుంటపాడు :మండలంలోని జి కొండారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మూలే వీరారెడ్డి, ఆయన అనుచర వర్గం సుమారు 75 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మండలం మరియు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వారి ఒప్పందం మేరకు చేరికలు జరిగాయి. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలుగుదేశం జెండాలను కప్పి వైసిపి నాయకులను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో వరికుంటపాడు మండలం నా సొంత మండలం అని ఇక్కడ నుండే తిరిగి మళ్లీ చేరికలు జరగడం శుభపరిణామమన్నారు. పార్టీ పట్ల ఆకర్షితులై వచ్చే వారిని స్థానిక నాయకులు ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కావలి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసిబి చైర్మన్

విశాలాంధ్ర-కావలి : డిసిసిబి చైర్మన్‌గా నూతనంగా నియమితులైన మెట్టుకూరి ధనుంజయరెడ్డి బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పదవి లభించిన చైర్మన్ ధనుంజయరెడ్డి ని కూడా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి సత్కరించారు.

సింహాచలం మృతులకుటుంబాలకు ప్రగాఢ సానుభూతి :మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కావలి : సింహాచలం అప్పన్న చందనోత్సవంలో భారీగా కురిసిన వానకు కుప్ప కూలిన గోడ దుర్ఘటనలో 7 మంది భక్తులు మరణించిన వార్త నా మనసును కలిచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియపరుస్తున్నాను.. సహాయక చర్యలు వేగవంతం చేసి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలియపరిచారు..

మూడు వాహనాలు సీజ్ అక్రమ ఇసుక రీచ్‌పై మైనింగ్ అధికారులు దాడులు

విశాలాంధ్ర-కలువాయి : జిల్లా మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ ఆదేశాల మేరకు అక్రమ ఇసుర రవాణా సమాచారం మేరకు కలువాయి మండలంలోని రాజుపాలెంలో అక్రమ ఇసుక రిచ్ నుండి రవాణా చేస్తున్నటువంటి రెండు టిప్పర్లను, ఒక హిటాచి జెసిబిను సీజ్ చేసినట్లు ఆర్ ఐ స్వాతి తెలిపారు, వీటిపై కేసు నమోదు చేసి కలువాయి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో టిఎ వాణిశ్రీ పాల్గొన్నారు.

సంయుక్త కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం కచ్చేరి మిట్ట నివాసులు అళహరి రామకృష్ణ వారి అమ్మ అళహరి రంగనాయకమ్మ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులకు, కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎన్ ప్రసాద రావు కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, ట్యూషన్ టీచర్లు పాల్గొని భోజనం వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు, టైలరింగ్ నేర్చుకుంటున్న మహి ళలకు భోజనం ఏర్పాటు చేసిన అళహరి రామకృష్ణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.అలాగే వారి తల్లి కీ శే అళహరి రంగనాయకమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు. విద్యార్థులందరూ బాగా చదువుకోవాలని తెలిపారు. గత 5 సంవత్సరాల క్రితం నుంచి అళహరి రామకృష్ణ చేస్తున్న సేవలను అభినందించారు. తల్లిదండ్రుల మీద వారు చూపిస్తున్న ప్రేమకు, వారి పట్ల వారికి ఉన్న గౌరవాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

రాపూరు సివిల్ సప్లై గోడౌన్‌లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని సివిల్ సప్లై గోడౌన్‌లో గుట్టు చప్పుడుగా విజిలెన్స్ అధికారులు తనిఖీలు 1వ తేది నుండి రేషన్ బియ్యం పంపిణి చెయ్యాల్సి వుంది. మామూలుగా ఏప్రిల్ 28,29 తేదీలలో పంపిణి చేయవలసిన రెషన్ బియ్యం, 30వ తేది అయిన రేషన్ షాపులకు ఇంత వరకు డీలర్లకు చేరని రేషన్ .సివిల్ సప్లై గోడౌన్‌ల నుంచి రేషన్ షాపులకు తరలించే బియ్యం తూకాల్లో తేడాలు వస్తున్నాయని డీలర్ల గగ్గోలుతో విజిలెన్స్ తనిఖీలు చేపట్టారు.

పెంచల కోన చెర్మన్ చెన్నును సత్కరించిన ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు:పెంచలకోన దేవస్థాన పాల కవర్గ ఫెస్టివల్ కమిటీ చెర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డిని రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ భవాని శాలువాతో పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం జరగబోయే పెంచల కోన బ్రహ్మోత్సవాలపై పలు అంశాలపై చర్చించారు. ఈకా ర్యక్రమంలో మండల నాయకులు నల్లవడ్ల వేంకట్రమణా రెడ్డి, జనసే న నాయకులు రాజెష్,డి టి అశోక్, మండల కార్యాలయం సినియర్ అసిస్టెంట్ పిల్ల కుదుపు చంద్రా తదితరులు పాల్గొన్నారు

దామిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఉత్తరక్రియల కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కావ్య క్రిష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర బుధవారం పాల్గొన్నారు. శ్రీనివాస నాయుడు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు పొట్లూరి శ్రీనివాసులు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కార్యదర్శి కవిత

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలోని డ్రైనేజ్, కంప, పిచ్చి చెట్లు తొలగింపు జెసిబితో పనులు చేయించారు. వార్డు సభ్యులు తమ తమ వార్డులో డ్రైనేజ్ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, నీరు, సమస్యలు తెలియజెసిన వేంటనే పరిష్కరిస్తున్నారు. కార్మికులు కూడా ఎండలు భగ,భగ మండుతున్నాఉదయం,సాయంత్రం వీధుల్లో, బజార్లో పారిశుద్ధ్యం పనులు నిర్వర్తిస్తున్నారు. ప్రజలు కూడా మీ ఇంట్లో చెత్తను,దుకాణాలలోని చెత్తను.పంచాయతీ వారు కేటాయించిన కూడలిలో వేసి కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి ఆనంను మర్యాద పూర్వకంగా కలిసిన పెంచలకోన చైర్మన్ చెన్ను

విశాలాంధ్ర-రాపూరు:ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్ర దేవస్థానంలో మే 8వ తేది నుండి 14వ తేది వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు దేవాదాయా ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వేంకటగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సహకారాలతో పెంచలకోన క్షేత్ర బ్రహ్మోత్సవాలకు ఫెస్టివల్ కమిటి చెర్మన్‌గా నియమితులైన చెన్నుతిరుపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

అంగన్వాడిలుపై స్పందించిన జిల్లా అధికారులు

6 మంది అంగన్వాడి టీర్లకు ఛార్జ్ మెమోలు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సూపర్వైజర్ విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-కలువాయి : మంగళవారం విశాలాంధ్ర జాతీయ దిన పత్రికలో అంగన్వాడికి ముందుగానే వేసవి సెలవులని అనే కథనం ప్రచురితం అవడంతో జిల్లా ఐసిడిఎస్ అధికారి స్పందించి విచారణకి ఆదేశాలు జారీ చేసినట్లు రాపూరు సిడిపిఓ సునంద తెలిపారు, జిల్లా అధికారి ఆదేశాల మేరకు కుల్లూరు సెక్టార్‌కి సంబంధించిన సూపర్వైజర్ కొండమ్మ 6అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలను తెరవకపోవడంపై విచారణ చేసినట్లు అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.

జడ్పీ సమావేశంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : నెల్లూరులో జరిగిన జడ్పీ సమావేశంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి లో మృతి చెందిన అమరవీరులకు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.

మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ సద్వియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మనుబోలు: మహిళలు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలని మనుబోలు మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మనుబోలు గెస్ట్ హౌస్ లో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ను బుధవారం ఎంపీపీ వజ్రమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మహిళల కోసం చంద్రబాబు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా ఉచిత కుట్టుమిషన్ మండలంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళా అభివృద్ధి స్వాలంబన సంక్షేమం చంద్రబాబుతో సాధ్యం అన్నారు. మండలంలోని ప్రతి మహిళా ఈ ఉచిత శిక్షణ కేంద్రంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కోఆర్డినేటర్ సునీల్ మాట్లాడుతూ ప్రవేశపెట్టిన ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రము తమ ఏజెన్సీ ఆధ్వర్యంలో చేయడం సంతోషంగా ఉందన్నారు. ఉదయం పది గంటల నుండి ఒంటిగంట వరకు ఒక బ్యాచ్, ఒంటిగంట నుండి ఐదు గంటల వరకు రెండవ బ్యాచ్ కు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణయ్య ,మస్తాన్ నాయుడు, దండు శేఖర్ రెడ్డి, అదకారులు:ఎంపీడీవో జలజాక్షి ,ఏవో నజీమున్నీసా, ఏపీఓ రాజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

యం మార్ట్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రం కలువాయి లోని బస్టాండ్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి యం మార్ట్ సూపర్ మార్కెట్ ను బుధవారం రోజు వెంకటగిరి శాసన సభ్యులు కురుగుండ్ల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం. మార్ట్ సూపర్ మార్కెట్ ను ప్రజలందరికి అందుబాటులో ఉంచి తక్కువ ధరలకు సరుకులు అందించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కలువాయి మండల టౌన్ అధ్యక్షులు చిలకూరి ప్రసాద్‌ను తన స్వగృహంలో కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, గడ్డం కిషోర్ రెడ్డి, చల్ల రఘురాం రెడ్డి, సోమశిల ప్రాజెక్టు చైర్మన్ వేలూరి కేశవ చౌదరి, కలువాయి నీటి సంఘం అధ్యక్షుడు చల్ల విజయ భాస్కర్ రెడ్డి, హరిబాబు నాయుడు, చంద్రమౌళి నాయుడు,బీజేపీ సీనియర్ నాయకులు దండు పెంచలయ్య(డి పి), తదితరులు పాల్గొన్నారు.

అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర- వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామం నందు కోట్లాది రూపాయల భారీ వ్యయంతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి ఆలయం, విగ్రహ ప్రతిష్ట వేడుకలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. నాలుగో తేదీ వరకు ఈ వేడుకలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా పెద్దిరెడ్డిపల్లి గ్రామం బంధువులతో, కుటుంబ సభ్యులతో కలకలాడుతూ కనిపిస్తున్నది. ఈ వేడుకలు చూడడానికి వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో నివసిస్తుండేవారు , సుదూర ప్రాంతాల నుంచి గ్రామస్తులు, బంధువులు పెద్దిరెడ్డిపల్లికి రావడం జరిగింది.

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి బుర్రా ఆధ్వర్యంలో విజ్ఞప్తి

విశాలాంధ్ర-కందుకూరు: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కలిసి జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అత్యధికంగా కందుకూరు డివిజన్లో పొగాకు పంటను సాగు చేసే రైతులు ఉన్నారని ఈ సంవత్సరం కూడా వేలాది ఎకరాలు రైతులు పొగాకు సాగు చేశారని అయితే సరైన గిట్టుబాటు ధర రాక రైతుల తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉందని దీనిపై ఇప్పటికే రైతుల్లో ఆందోళన నెలకొని ఉన్నందువలన తమరు ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుకు గిట్టుబాటు ధర కల్పించే దానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్

రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సంతోషంగా లేరని ప్రతి పంటకు గిటుబాటు ధర రాక ఆందోళన చెందుతున్నారని పొగాకు రైతు పరిస్థితి కూడా అగమ్య గోచరంగా ఉన్నందున పరిష్కారానికి అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆందోళనకు కూడా సిద్ధమవుతానని తెలియజేశారు.

కమలం జెండా ఎగరేస్తాం :వాసిరెడ్డి రామిరెడ్డి

విశాలాంధ్ర -మనుబోలు: జిల్లా అధిష్టానం మేరకు ప్రతి గ్రామంలో కమలం జెండా ఎగరేస్తామని వాసిరెడ్డి రామిరెడ్డి తెలిపారు. మనుబోలు మండలం వెంకన్నపాలెం గ్రామ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి రామిరెడ్డి గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని వీడి బిజెపి పురందేశ్వరి చేతులమీదిక బిజెపి కండువా కప్పుకున్నారు. అప్పటి నుండి అయినా బిజెపి బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ శైలిని అలవర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన బిజెపి బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తాం అన్నారు. గత ఎన్నికల్లో గ్రామంలో బీజేపీ జెండా మోసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వారికి అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి గ్రామంలో కమలం జెండా ఎగిరేందుకు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు.

ఉగ్రవాదుల దాడిలో మరణించిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర-కావలి : పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మరణించిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరిగ మురళి కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని, వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తన వంతుగా మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేసీనట్లు ప్రకటించారు.

అక్రమ మట్టి తరలింపును నిలిపివేయాలని వెంకటాద్రిపాలెం రైతులు ఆర్డీవో ఆఫీస్ ఎదుట నిరసన

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం రైతులు సాగు చేసుకుంటున్న భూముల మధ్య అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద వెంకటాద్రిపాలెం రైతులు నిరసన చేపట్టారు. ముందుగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయాలని వినతి పత్రాన్ని గాంధీ కాళ్ళ ముందు ఉంచి మీరైనా న్యాయం చేయండని కోరారు. ఈ సందర్భంగా వెంకటాద్రిపాలెం రైతులు మాట్లాడుతూ రైతులు సాగు చేసుకుంటున్న భూముల మధ్య కొంతమంది వ్యాపారస్థులు మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని వాపోయారు. భూములు వద్దకు వెళ్లే గ్రావిల్ రోడ్డుని కూడా వ్యాపారస్తులు వదలలేదని దీంతో రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు అన్నారు. సబ్ కలెక్టర్ మా సమస్యల ఆలకించి మట్టి తవ్వకాల ప్రదేశాలను పరిశీలించి మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కోరారు. అప్పటివరకు నిరసనను కొనసాగిస్తామని తెలిపారు.

కిశోర బాలికల భద్రతపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : కిశోర బాలికల భద్రతపై ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సీడీపీఓ శర్మిష్ట అన్నారు. బుధవారం వలేటివారిపాలెం మండలంలోని మండలపరిషత్ కార్యాలయం ఎంపిడిఓ కె. నరేంద్ర దేవ్ అధ్యక్షతన కిశోరి వికాసం పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంనందు సీడీపీఓ శర్మిష్ట హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర బాలికల భద్రతపై చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం మే 2వ తేదీ నుండి జూన్ 10 వరకు కిశోర బాల బాలికలకు స్పెషల్ సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆర్థిక నిర్వాహన, బాలికల హక్కుల గురించి, కిశోర బాలికలకు సరైన విజ్ఞానం, సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ అందించి జీవితంలో అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కిశోర బాలికలకు స్కిల్ డెవలప్మెంట్ గురించి వేసవి సెలవల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం నకు లైన్ డిపార్ట్మెంట్స్ అయినటువంటి సీడీపీఓ శర్మిష్ట,సూపెర్వైజర్ సునీత,జీ ఎం ఎస్ కె లు, ఏఎన్ ఎం లు , ఆశా లు, , అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.